# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.19.07.2018.**

## నూతన పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్

విజయవాడ నగర నూతన పోలీస్ కమీషనర్‌గా శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు ది.19.07.2018న ఉదయం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. తొలుత జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారు పోలీస్ కమీషనర్ గారికి సాధర స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషరేట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పోలీస్ కమీషనర్ గారిని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు.

పోలీస్ కమీషనర్ గారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో తన ప్రాధాన్యతలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత అనుభవాలను పరిగణలోకి తీసుకుని విజయవాడ నగరంలో ఉన్న వివిధ సవాళ్ళను ప్రతిష్టాత్మకంగా వాటిని అధికమించేందుకు ప్రయత్నించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తాను సిఐడిలో విధులు నిర్వహించిన సమయంలో తన దృష్టికి వచ్చిన కొన్ని విషయాలను మరియు పత్రికా కధనాలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్‌ను ఆయన ప్రస్తావిస్తూ... ప్రస్తుత తరుణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సైబర్ నేరాలు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నాయని, వీటి గురించి ముందుగా ప్రజలకు అవగాహన కలిగించి వారిని అప్రమత్తం చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేస్తూ, శాఖా పరంగా చట్టప్రకారం వీటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలియజేశారు. అలాగే అర్థిక పరమైన నేరాలు మరియు సాధరణ నేరాలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు.

నూతన రాజధానిలో భాగంగా సిఆర్‌డిఏ పరిధిలో విజయవాడ నగరం ఉన్నందున ట్రాఫిక్ అంశానికి ఒక ప్రత్యేకత ఉందని, విజయవాడ నుండి పరిపాలనా కార్యక్రమాలు జరుగుతున్న క్రమంలో ఒక ప్రక్క విఐపిల రాకపోకలు, అలాగే వాహనాలు మరియు జనాభా గణనీయంగా పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో నిర్మాణంలో ఉన్న బెంజ్ సర్కిల్, కనకదుర్గ ఫ్లైఓవర్‌లు మరియు బెంజ్ సర్కిల్ మరియు ఇతర రోడ్ల వెడల్పులను అలాగే నగరంలో ట్రాఫిక్ పరిస్థితులను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా ట్రాఫిక్ పరిస్థితులను అధ్యయనం చేసి తగినంత సిబ్బందిని వినియోగించడం ద్వారా వీలైనంత మేరకు వాహనాల రాకపోకలను సుగమం చేస్తూ ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా, ప్రణాళికా బద్దంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

మహిళలు, బాల బాలికల సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అలాగే రాష్ట్ర డిజిపి గారు కూడా ఈ అంశాలపట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న మహిళా మిత్ర, బాల మిత్ర తదితర సామాజక కార్యక్రమాలను పరిశీలించి, వీటిని మరింత పటిష్టం చేసి తద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించినప్పుడే వారిలో ఒక విధమైన సంతోషం, మానసికస్థైర్యం చూడగలమని, పోలీస్ శాఖలో చట్టాన్ని సక్రమంగా వినిగించుకుని అంతా కలసి ఒక బృందంగా ఉండి ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయడం, అదే సమయంలో సమాజంలో ఉన్న ప్రజల సహకారం తీసుకుని ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా క్షేత్ర స్థాయి సిబ్బంది మొదలుకొని ఉన్నతాధికారుల వరకు అన్ని సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల భాగస్వామ్యంతో వారి విజ్ఞప్తులను మరియు సలహాలను స్వీకరించడం ద్వారా చట్ట పరిధిలో శాఖాపరంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఈసందర్భంగా నూతన పోలీస్‌కమీషనర్ గారు తెలియజేశారు.

--xx--